
# స్త్రీవాదయం



వాసిపల్లి వెంకటేశ్వరరెడ్డి.

"నిరంజన్! నిరంజన్! గుడ్ న్యూస్." ఆనందం పట్టలేక పోతోంది నియత. ఒక్క అంగలో గేట్లోంచి హాల్లో వచ్చిపడింది.

ఏమిటన్నట్టు తలెత్తిచూశాడు నిరంజన్ చేతిలో వున్న పుస్తకం టీపాయ్ మీద పడేస్తూ.

"నౌ ఆయామ్ కేరీయింగ్ గర్భంతో వున్నానండీ! లేడీడాక్టర్ పరీక్షచేసి చెప్పింది." ఉత్సాహంగా చెపాతున్న నియత నిరంజన్ ముఖాన్ని చూసి బ్రేకేసినట్టాగిపోయింది. ఒంట్లో రక్తం అంతా ముఖంలోకి వచ్చినట్టుంది.

"యూ రకీవిన్ షంతకూ తెగించావ్! అన్నంత పనీచేశావన్నమాట 'ఆర్టిఫిసియల్ ఇన్ సెమినేషన్' అంటే ఏమిటో తెలియని మూర్ఖున్ననుకున్నావా? పరాయి మగాడివీర్యాన్ని నీ గర్భంలో ధరించి, బిడ్డను కంటాననడానికి నీకు నోరెలావచ్చింది? వినడానికె కంపరంగా వుంది ఛీ ఛీ నీముఖం నాకు చూపించకు.... ఇంకోక్షణం ఇక్కడున్నానంటే ఏం చేస్తానో నాకేతెలియదు." ఉగ్రమూర్తి అయ్యాడు నిరంజన్. టీ పాయ్‌ను ఒక్క తన్నుతన్ని విసురుగా బయటకువెళ్లిపోయాడు.

అప్పటిదాకా తను తల్లి కాబోతున్నాననే ఆనందంతప్ప మరేం తోచలేదు నియతకు, నిరంజన్ మాటలతో చాల బాధకలిగింది. అతని దూకుడు తనకు తెలియందికాదు. కోపంవస్తే ఎంతమాటయినా అనేస్తాడు, అయితే తను చేసిందిమాత్రం ఏముంది?.... తల్లి నవ్వాలనే తాపత్రయంతో నిరంజన్ ద్వారా తనకోరిక తీరే అవకాశంలేదని తెలిసి తన అభిప్రాయం చెప్పినాడు జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది.

"నిరంజన్ తల్లినికావాలనే కోరికనుఅపుకోలేకున్నాను. 'ఆర్టిఫిసియల్ ఇన్ సెమినేషన్' ద్వారానయినా బిడ్డను కనాలనుకొంటున్నాను. కృత్రిమ గర్భధారణ ఈరోజుల్లో సర్వసాధారణమైన విషయమే..." తను ఇంకా చెపుతూ నేవుంది.

నిరంజన్ ఎగిరిపడ్డాడు.

"స్టాపిట్! యూ డెవిల్ అలాంటి నీతిమాలిన మాటలు మరోసారి నా దగ్గర అనకు."

"నేనేం తప్పుమాటన్నానని అంతలా ఉగ్రరూపం దాల్చడానికి ఆనరాని మాటలనడానికి, నాకు తల్లినవ్వాలనే కోరిక అంత బలీయంగా వుందికాబట్టి, మీవల్ల నాకోరికతీరే అవకాశం లేదుకాబట్టి, కృత్రిమ పద్ధతులద్వారానైన తల్లిని కావాలనుకొన్నాను. అందులో తప్పేమిటి? మీ స్పెర్మ్ టెస్ట్‌చేసిన రిపోర్టు చూశారుగదా మొటిలిటీ పూర్తిగాలేదు. బిడ్డలుపుట్టే అవకాశమే లేనప్పుడు మరింకేంచెయ్యాలి?" అతని తిట్లను కోపమొచ్చినా తమాయించుకొని, అతణ్ణి ఒప్పించాలనే ధోరణిలో అందతను.

"డామిట్. అతితెలివిచూపించకు ఎం.ఎస్సీ. వెలగబెట్టినదాన్నిగదా అనుకొంటున్నావేమో దానికంటె ముందు ఆడదానివనేది గుర్తుంచుకో, మరింకెప్పుడూ ఆ ప్రసక్తితేకు." విసురుగా బయటికెళ్ళిపోయాడు నిరంజన్.

మాతృత్వాన్ని పొందాలనే తన కోరికఎంతో ప్రగాఢమైంది. ప్రసవించినస్త్రీతొలసారిగా బిడ్డను చూసుకొని పొందే అనిర్వచనీయమైన ఆనందానుభూతి ఆమెముఖంలో ప్రతిబింబిస్తుండటాన్ని చూసినప్పుడు తనలోని ఆ ప్రగాఢమైన కోరిక పురివిప్పి నాట్యంచేసేది. బిడ్డకు పాలిస్తున్నతల్లి ముఖంలో కన్పించే సంతృప్తి పులకింత చూసినప్పుడు ఆ అనుభూతికోసం తహతహలాడేది తను. అంచేతే నిరంజన్ తిట్లనుసహితం లెక్కచేయకుండా మరల రాత్రిభోజనాల సమయంలో ఆ ప్రసక్తితెచ్చిందితను.

పట్టరాని కోపంతో డైనింగ్ టేబుల్‌మీది పింగాణీ డిన్నర్ సెట్‌ను విసురుగా ఒక్కనెట్టునెట్టాడు. కిందపడి ముక్కలుముక్కలుయ్యాయి. అనరాని మాటలన్నాడు. వాష్‌బేసిన్‌లో చేయి కడుక్కొని టవల్‌తో తుడుచుకుంటూ "ఇదే ఫైనల్ వార్నింగ్ మరలా ఆప్రసక్తితెచ్చావో ఇద్దరం కలిసుండడం జరగదు. జాగ్రత్త!" అనేసి విసురుగా మేడమీదకెళ్ళిపోయాడు.

తనుకూడా నిరాహారంగానే పడుకుంది. నిద్రపట్టలేదు. ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి. ఇప్పటివరకు నిరంజన్‌ను ఏవిధంగా

నైనా ఒప్పించి కృత్రిమ గర్భధారణకు పూనుకోవాలని ప్రయత్నించింది. కాని ఇక ఆ ప్రయత్నం చేయడం వ్యర్థంఅని నిర్ణయించుకొంది తను.

ఎంతో కోపగించుకున్నా అతణ్ణి ఎలా కూల్ డౌన్ చెయ్యాలో తెలిసిన తనుమాత్రం మరలా ఆ ప్రసక్తితేకుండా జాగ్రత్తపడింది ప్రసన్నుణ్ణి చేసుకొంది.

రోజులు సాఫీగా జరిగిపోతున్నాయి. పగలంతా క్లైయింట్‌లతో కోర్టువ్యవహారాలతో విసిగిపోయిన నిరంజన్, కాలేజిలో స్టూడెంట్స్‌తో విసిగిపోయిన తను రాత్రయ్యేప్పటికి దగ్గరయ్యేవారు.

గతంలోంచి వర్తమానంలోకి వచ్చాయినియత ఆలోచనలు.

నిరంజన్ అంతలా కోపగించుకోవడానికి కారణముంది. అతనికి తెలియకుండా తను ఆర్టిఫిసియల్ ఇన్‌సెమినేషన్‌ద్వారా గర్భాన్ని పొందానని భావించుకుంటాడు. ఇప్పుడు తనకు కూడ ఇది అర్థంకాని ఫజిల్‌లాసుంది. బహుశా అప్పటి స్పెర్మ్ టెస్ట్ ఫాల్స్‌రిపోర్ట్ కావొచ్చు! నిరంజన్ తిరిగిరాగానే నచ్చచెప్పి, స్పెర్మ్, టెస్ట్‌చేసేలా చేయాలి అనుకొంది నియత.

నిరంజన్ ఇంటికి తిరిగివచ్చాడు కాని మౌనంగా వున్నాడు. నియత ప్రాధేయపడింది "ఏమండి నా మాటనమ్మండి! మీకు తెలియకుండ నేనేమి చేయలేదండి మరల స్పెర్మ్ టెస్ట్‌కిచ్చి చూడండి అప్పటి రిపోర్ట్ ఫాల్స్ అయ్యుండొచ్చు" నియత కళ్ళువర్షించాయి.

నిరంజన్ మౌనమీడలేదు. ఫైలుముందేసుకొని పేజీలు తిప్పుతున్నాడేగాని మనసక్కడలేదు. నియత తనకు చెప్పకుండా అలాంటిపని చేసుంటుందని నమ్మలేకపోతున్నాడు. "ఒకవేళ నియత చెప్పిందే నిజమేమో అప్పటిది ఫాల్స్ రిపోర్ట్ అయ్యుండొచ్చు. మరల స్పెర్మ్ టెస్ట్‌కిచ్చి చూడటం మంచిది." సాయంత్రానికి ఒక నిశ్చయానికి రాగలిగాడు.

కాని నియతమాత్రం సంక్షుభిత హృదితఅయ్యింది. ఇన్నేళ్ళు నిరంజన్ కోపాన్ని, తిట్లను భరించకలిగిందికాని, తనను అనుమానించడాన్ని సహించలేకపోతోంది.

నిరంజన్ ఇదివరకటి లేబొరేటరీలోనే స్పెర్మ్ టెస్ట్‌కిచ్చాడు. రిపోర్ట్ డాక్టరుకు చూపించాడు. వీర్యంలో లోపమేంలేదు. మొటిలిటీ కౌంట్ బావుంది. సెంట్‌పర్సెంట్ పిల్లలుపుట్టే అవకాశం వుంది' అన్నాడు డాక్టర్.

ఇదివరకు టెస్ట్‌చేసినప్పుడు అవకాశమే లేదన్నారుగదాఅని జ్ఞాపకం చేశాడు నిరంజన్. డాక్టరుకూడ ఓక్షణం ఆలోచించి "అవును నాకు కూడ జ్ఞాపకంవుంది అప్పటి రిపోర్ట్ దీనికి పూర్తివ్యతిరేకం' అదెలాసంభవం?' అని, లేబ్ టెక్నీషియన్‌ను పిలిపించి అడిగాడు నిరంజన్ ఎదుటనే.

"అప్పుడు రెండుమూడు టెస్ట్‌లు ఒకేసారి చేసినట్లు గుర్తుసార్. రిపోర్ట్ రాసేటప్పుడు ఒకరిదొకరికి తారుమారై వుండొచ్చు. క్షమించండి సార్ ఈరోజు స్పెర్మ్ టెస్ట్ ఇదొక్కటే. ఇది కరెక్ట్ రిపోర్ట్‌సార్." ఏడ్చినంతపని చేశాడు లేబ్ టెక్నీషియన్.

ఇటువంటి పొరపాటు మరోసారి జరక్కుండా చూడమని గట్టిగా చీవాట్లుపెట్టి పంపాడు అతణ్ణి డాక్టర్.

తేలికపడిన హృదయంతో ఉత్సాహంగా ఇంటికెళ్ళాడు నిరంజన్. కాని అక్కడనియతకు బదులు ఓ చిన్నచీటీ ఎదురుచూస్తోంది- 'నన్ను విశ్వసించని మీతో సహజీవనం చేయలేను. మా అమ్మగారింటికి వెళుతున్నాను. శెలవ్!' •



## మహాత్ములా ? నేరస్థులా ?

"నేరస్తుల్ని కాదు ద్వేషించాల్సింది, వారిలోని నేర ప్రవృత్తిని" అన్నారు.

జీవితంలో ఏమీ సాధించలేకపోతున్నామనే ఫ్రస్ట్రేషన్, గుర్తింపు పొందలేక పోతున్నామనే డిప్రెషన్—

మనిషిలో సంఘంపట్ల ఒక రకమైన కసిని పెంచుతుంది.

పిల్లలు పెద్దవారై ఒక మహాత్ములౌతారో లేదో చెప్పటం కష్టం. కాకపోయినా నష్టంలేదుగానీ, ఒక సంఘ విద్రోహ శక్తిగా అవతరించకుండా వుంటే చాలు. చిన్నతనంలో తల్లిదండ్రులు అనుక్షణం ఛీదరించుకోవటం, నిర్లక్ష్యం చెయ్యటం, రాక్షసంగా అరుస్తూ బూతులు తిడ్తూ వాళ్ళ ఒళ్ళంతా హూనం అయ్యేలా కొట్టటం, ఏదైనా అభినందించదగిన కార్యం సాధించినప్పుడు సైతం వ్యంగ్యంగా, హేళనగా చెప్పిపొడవటం పసిపిల్లల మనసులపైన ప్రగాఢమైన ముద్రలు వేసుకుంటాయి.

అలాంటివారు ఇంట్లోనే కాదు బైటకూడా తిరుగుబాటు స్వభావం అలవర్చుకుంటారు.

అతని దుష్ట సాహస కృత్యాలకి భయపడి కృత్రిమంగానైనా అభిమానం వ్యక్తంచేసి, సలాములు కొట్టే మనుషులు ఎదురైనప్పుడు, వారిలోని "క్రిమినల్ ఏటిట్యూడ్" విజృంభించి-సంఘ విద్రోహక శక్తిగా రూపొందుతారు. అఫ్‌కోర్స్, వెయ్యిగొడ్లను తిన్న రాబందుకైనా ఒక రోజొస్తుందన్నట్లు - తగిన శిక్ష అనుభవించే సమయం ఆసన్నం కావచ్చు. కానీ—

అటువంటి పిల్లల్ని తయారు చేసిన తల్లిదండ్రుల జాబితాలో మాత్రం మనం చేరకూడదు....

— టి. రమణీప్రియ

కేవలం మగాళ్ళు మాత్రమే పాల్గొనవలసిన శీర్షిక :

# నలభీమ పాకం

## వంకాయ మసాలా కూర

వంకాయలు (గుండ్రటివి)- 1 కిలో
నూనె- 1/4 కేజి
చింతపండు - 1/4 కేజి
అల్లం, వెల్లుల్లి ముద్ద - 1 పె.స్పూ.
కారం - 2 పె స్పూ.
పసుపు - కొద్దిగా, ఉప్పు - తగినంత
కొత్తిమీర, పుదీనా - ఒక కట్ట,
ఉల్లిపాయలు (వేయించి),
ధనియాలు-1 1/2 టి స్పూ.
జీలకర్ర - 1 టీ స్పూ.
నువ్వులు - 1 పె. స్పూ.
ఎండుకొబ్బరి - పెద్దముక్క
మెంతులు-1/2 స్పూ.
చింతపండు -2 నిమ్మకాయంత.

ఇవన్నీ కలిపి నూరాలి.

ఆవాలు, జీలకర్ర, మెంతులు, కరివేపాకు తాళింపుకి.

వంకాయలు శుభ్రంగా కడిగి సగం తొడిమలు తీసేసి నాలుగు ముక్కలుగా(కాయ విడకుండా) చీల్చాలి. కొద్ది నూనెకాచి వంకాయలు వేసి వేయించాలి. తీసి విడిగా పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో పోపు దినుసులు వేసి చిటపటలాడాక అల్లం, వెల్లుల్లి ముద్ద, పసుపు, కారం, ఉప్పు కలపాలి. కొదిసేపు వేయించి నూరిన మసాలావేసి మళ్ళీ వేగనివ్వాలి చింతపండు చిక్కగా పులుసుతీసి పొయ్యాలి. ఒకసారి మరిగాక వంకాయలు వేసి ఉడకనిచ్చి దింపాలి.

కొత్తిమీర, పుదీనా తరిగి పైన అలంకరించాలి.

